అధ్యాయము 7

# నిరూపక రేఖాగణితం

Prepared by : BALABHADRA SURESH , M.Sc, B.Ed
https://www.sureshmathsmaterial.com



1. నిరూపక రేఖాగణితం ను ప్రవేశపెట్టిన శాస్త్రవేత్త రెనెడెకార్టె.
2. నిరూపకతలం లో అడ్డు రేఖ XX$^I$ ను X-అక్షము అనీ ,నిలువురేఖYY$^I$ ను Y-అక్షము .
3. బిందువు (a , b) లో 'a' ను X-నిరూపకం అనీ 'b' ను Y- నిరూపకం అనీ అందురు .

**రెండు బిందువుల మధ్య దూరం** :

4. X-అక్షం పై ఉన్న బిందువులు A(x$_1$ , 0), B(x$_2$ , 0) ల మధ్యదూరం $= |x_2 - x_1|$
5. $Y -$ అక్షం పై ఉన్న బిందువులు$A(0, y_1)$, $B(0, y_2)$ ల మధ్యదూరం $= |y_2 - y_1|$
6. X-అక్షమునకు సమాంతరంగా ఉన్న A(x$_1$ , b), B(x$_2$ , b) బిందువుల మధ్య దూరం $= |x_2 - x_1|$
7. Y-అక్షమునకు సమాంతరంగా ఉన్న $A(a, y_1)$, $B(a, y_2)$ బిందువుల మధ్య దూరం $= |y_2 - y_1|$
8. రెండు బిందువులు P$(x_1, y_1)$మరియు Q$(x_2, y_2)$ల మధ్య దూరం $= \sqrt{(x_2 - x_1)^2 + (y_2 - y_1)^2}$.
9. మూలబిందువు (0, 0) నుండి బిందువు $P(x, y)$ ల మధ్యదూరం $= \sqrt{x^2 + y^2}$.
10. $A(a, 0)$మరియు $B(0, b)$ ల మధ్య దూరం $= \sqrt{a^2 + b^2}$



**ఇవి చేయండి.**

1. **(–4, 0), (2, 0), (6, 0), (–8, 0) బిందువులు నిరూపక తలంలో ఎక్కడ ఉంటాయి .**

   సాధన : అన్ని బిందువులలోనూ Y-నిరూపకం '0' . కావున అన్ని బిందువులు X-అక్షం పై ఉంటాయి .

2. **(–4, 0) , (6, 0) బిందువుల మధ్య దూరంఎంత ?**

   సాధన : $A(-4, 0) = (x_1, 0), B(6, 0) = (x_2, 0)$

   బిందువుల మధ్య దూరం $= |x_2 - x_1| = |6 - (-4)| = |6 + 4| = |10| = 10$ యూనిట్లు



**ప్రయత్నించండి.**

1. **(0, –3), (0, –8), (0, 6), (0, 4) బిందువులు నిరూపక తలంలో ఎక్కడ ఉంటాయి ?**

   సాధన : అన్ని బిందువులలో X-నిరూపకాలు '0'. కావున అన్ని బిందువులు Y-అక్షం పై ఉంటాయి.

2. **(0, –3), (0, –8) బిందువుల మధ్యదూరమెంత ? అలాగే Y-అక్షం పై ఉన్న బిందువుల మధ్యదూరం $|y_2 - y_1|$ అవుతుందని చెప్పగలవా ?**

   సాధన : నిరూపకతలం నుండి $(0, -3), (0, -8)$ల మధ్యదూరం $= 5$ యూనిట్లు .

   $|y_2 - y_1| = |-8 - (-3)| = |-8 + 3| = |-5| = 5$ యూనిట్లు

BALABHADRA SURESH

### ఇవి చేయండి.

**కింది బిందువుల మధ్యదూరం కనుగొనండి .**

**i. (3, 8), (6, 8)**

సాధన : $(3,8) = (x_1, b), (6,8) = (x_2, b)$

$(3,8), (6,8)$ బిందువుల మధ్యదూరం $= |x_2 - x_1| = |6-3| = |3| = 3\ units$

**ii. (–4,–3), (–8,–3)**

సాధన: $(-4,-3) = (x_1, b), (-8,-3) = (x_2, b)$

$(-4,-3), (-8,-3)$బిందువుల మధ్యదూరం $= |x_2 - x_1| = |-8-(-4)| = |-8+4| = |-4| =$

4 యూనిట్లు

**iii. (3, 4), (3, 8)**

సాధన: $(3,4) = (a, y_1), (3,8) = (a, y_2)$

బిందువుల మధ్యదూరం $= |y_2 - y_1| = |8-4| = |4| = 4$ యూనిట్లు

**iv. (–5, –8), (–5, –12)**

సాధన: $(-5,-8) = (a, y_1), (-5,-12) = (a, y_2)$

బిందువుల మధ్యదూరం $= |y_2 - y_1| = |-12-(-8)| = |-12+8| = |-4| = 4$ యూనిట్లు

**ఉదాహరణ -1. A (4,0) మరియు B (8, 0) బిందువుల మధ్యదూరం ఎంత ?.**

సాధన: బిందువుల మధ్యదూరం $= |x_2 - x_1| = |8-4| = |4| = 4$ యూనిట్లు

**ఉదాహరణ -2. A మరియు B బిందువులు వరుసగా (8, 3), (–4, 3). A , B ల మధ్యదూరాన్ని కనుక్కోండి .**

సాధన: $A(8,3) = (x_1, b)$ మరియు $B(-4,3) = (x_2, b)$

బిందువుల మధ్యదూరం AB $= |x_2 - x_1| = |-4-8| = |-12| = 12$ యూనిట్లు

### ఇవి చేయండి

**కింద బిందువుల మధ్యదూరం కనుగొనండి .**

**(i) A = (2, 0) మరియు B(0, 4)**

సాధన: $A = (2,0) = (a, 0)$ మరియు $B(0,4) = (0, b)$

BALABHADRA SURESH

బిందువుల మధ్యదూరం AB $= \sqrt{a^2+b^2} = \sqrt{2^2+4^2} = \sqrt{4+16} = \sqrt{20} = \sqrt{4\times 5} = 2\sqrt{5}$ యూనిట్లు

**(ii) P(0, 5) మరియు Q(12, 0)**

సాధన: $P(0,5) = (0,b)$ మరియు $Q(12,0) = (a,0)$

బిందువుల మధ్యదూరం PQ $= \sqrt{a^2+b^2} = \sqrt{12^2+5^2} = \sqrt{144+25} = \sqrt{169} = 13$ యూనిట్లు



### ప్రయత్నించండి

**మూలబిందువు 'O' మరియు బిందువు 'A' (7, 4) ల మధ్యదూరం కనుగొనండి .**

సాధన: మూలబిందువు (O, O) మరియు $P(x,y)$ ల మధ్యదూరం = $\sqrt{x^2+y^2}$

బిందువుల మధ్యదూరం OA= $\sqrt{x^2+y^2} = \sqrt{7^2+4^2} = \sqrt{49+16} = \sqrt{65}$ యూనిట్లు



### ఆలోచించి, చర్చించి, రాయండి

**1. రాము ,బిందువు P(x, y) మరియు ములబిందువు O(0, 0) ల మధ్యదూరం $\sqrt{x^2+y^2}$ అని తెలిపెను. నీవు రాము తెలిపిన దానితో ఏకీభవిస్తున్నవా? లేదా ?ఎందుకు ?**

సాధన: రాము తో ఏకీభవిస్తాను .

$O(0,0) = (x_1,y_1)$ మరియు $P(x,y) = (x_2,y_2)$

మధ్యదూరం OP= $\sqrt{(x_2-x_1)^2+(y_2-y_1)^2}$

$= \sqrt{(x-0)^2+(y-0)^2} = \sqrt{x^2+y^2}$

**2. రాము రెండు బిందువుల మధ్య దూరాన్ని ఈవిధంగా రాశాడు AB $= \sqrt{(x_1-x_2)^2+(y_1-y_2)^2}$ ఎందుకు ?**

సాధన: $(a-b)^2 = (b-a)^2$ అవుతుంది

కావున AB $= \sqrt{(x_1-x_2)^2+(y_1-y_2)^2} = \sqrt{(x_2-x_1)^2+(y_2-y_1)^2}$

**ఉదాహరణ -3: బిందువులు A(4, 3) మరియు B(8, 6) ల మధ్యదూరాన్ని కనుగొనండి .**

సాధన: $A(4,3) = (x_1,y_1)$ మరియు $B(8,6) = (x_2,y_2)$

AB మధ్యదూరం $= \sqrt{(x_2-x_1)^2+(y_2-y_1)^2}$

AB= $\sqrt{(8-4)^2+(6-3)^2}$

$= \sqrt{4^2+3^2} = \sqrt{16+9} = \sqrt{25} = 5$ యూనిట్లు

BALABHADRA SURESH

## ఇవి చేయండి

**కింద ఇవ్వబడిన బిందువుల మధ్యదూరం కనుగొనండి .**

**(i) $(7, 8)$ మరియు $(-2, 3)$**

సాధన: $(7, 8)$ మరియు $(-2, 3)$

$(x_1, y_1)$ $(x_2, y_2)$

ఇచ్చిన బిందువుల మధ్యదూరం

$= \sqrt{(x_2 - x_1)^2 + (y_2 - y_1)^2}$

$= \sqrt{(-2 - 7)^2 + (3 - 8)^2}$

$= \sqrt{(-9)^2 + (-5)^2}$

$= \sqrt{81 + 25}$

$= \sqrt{106}$ యూనిట్లు

(ii) $(-8, 6)$ మరియు $(2, 0)$

సాధన: $(-8, 6)$మరియు $(2, 0)$

$(x_1, y_1)$ $(x_2, y_2)$

ఇచ్చిన బిందువుల మధ్యదూరం

$= \sqrt{(x_2 - x_1)^2 + (y_2 - y_1)^2}$

$= \sqrt{(2 - (-8))^2 + (0 - 6)^2}$

$= \sqrt{(2 + 8)^2 + (-6)^2}$

$= \sqrt{100 + 36} = \sqrt{136}$ యూనిట్లు

## ప్రయత్నించండి

**$A(1, -3)$ మరియు $B(-4, 4)$ బిందువుల మధ్యదూరం దగ్గరి దశాంశాలకు కనుగొనండి .**

సాధన: $A(1, -3)$ మరియు $B(-4, 4)$

$(x_1, y_1)$ $(x_2, y_2)$

బిందువుల మధ్యదూరం AB $= \sqrt{(x_2 - x_1)^2 + (y_2 - y_1)^2}$

$= \sqrt{(-4 - 1)^2 + (4 - (-3))^2}$

$= \sqrt{(-5)^2 + (4 + 3)^2}$

$= \sqrt{25 + 49} = \sqrt{74} = 8.60$ యూనిట్లు

```
        8.60
     -------
 8  | 74.00
    | 64.
     -------
166 | 10.00
    |  996
     -----
    |    4
```

## ఆలోచించి, చర్చించి, రాయండి

**శ్రీధర్ రెండుబిందువులు $T(5, 2)$ మరియు $R(-4, -1)$ ల మధ్యదూరం 9.5 యూనిట్లుగా లెక్కించాడు . ఇపుడు మీరు రెండు బిందువులు P (4, 1) మరియు Q (-5, -2)ల మధ్యదూరాన్ని కనుగొనండి . మీరు కూడా శ్రీధర్ పొందిన సమాధానాన్నే పొందారా ? ఎందుకు ?**

సాధన: P (4, 1) మరియు Q (-5, -2).

$(x_1, y_1)$ $(x_2, y_2)$

BALABHADRA SURESH

$P$ మరియు $Q$ ల మధ్యదూరం $= \sqrt{(x_2 - x_1)^2 + (y_2 - y_1)^2}$

$= \sqrt{(-5-4)^2 + (-2-1)^2}$

$= \sqrt{(-9)^2 + (-3)^2}$

$= \sqrt{81+9} = \sqrt{90} = 9.5\ units$

| | |
|---|---|
| | 9.48 |
| 9 | 90.00 |
| | 81. |
| 184 | 900 |
| | 736 |
| | 16400 |
| 1888 | 15104 |

నేను కూడా శ్రీధర్ పొందిన సమాధానాన్నే పొందాను .

**ఉదాహరణ -4. బిందువులు A (4, 2), B (7, 5) మరియు C (9, 7) ఒకే సరాలరేఖపై ఉన్నాయని చూపండి .**

సాధన : A (4, 2), B (7, 5)

$(x_1, y_1)$ $(x_2, y_2)$

$AB = \sqrt{(x_2 - x_1)^2 + (y_2 - y_1)^2}$

$= \sqrt{(7-4)^2 + (5-2)^2}$

$= \sqrt{(3)^2 + (3)^2}$

$= \sqrt{9+9}$

$= \sqrt{18} = \sqrt{9 \times 2} = 3\sqrt{2}$ యూనిట్లు

B (7, 5) C (9, 7)

$(x_1, y_1)$ $(x_2, y_2)$

$BC = \sqrt{(x_2 - x_1)^2 + (y_2 - y_1)^2}$

$= \sqrt{(9-7)^2 + (7-5)^2}$

$= \sqrt{(23)^2 + (2)^2}$

$= \sqrt{4+4}$

$= \sqrt{8} = \sqrt{4 \times 2} = 2\sqrt{2}$ యూనిట్లు

A (4, 2), C (9, 7)

$AC = \sqrt{(9-4)^2 + (7-2)^2}$

$= \sqrt{(5)^2 + (5)^2}$

$= \sqrt{25+25}$

$= \sqrt{50} = \sqrt{25 \times 2} = 5\sqrt{2}$ యూనిట్లు

ఇప్పుడు $AB+BC=3\sqrt{2} + 2\sqrt{2} = 5\sqrt{2} = AC$

A,B మరియు C లు ఒకే సరళరేఖపై ఉన్నాయి .(A,B మరియు C లు సరేఖీయ బిందువులు )

**ఉదాహరణ -5. బిందువులు (3, 2), (−2, −3) మరియు (2, 3) లు త్రిభుజాన్ని ఏర్పరుస్తాయా ?**

సాధన : A (3, 2), B (-2, -3)

$(x_1, y_1)$ $(x_2, y_2)$

$AB = \sqrt{(x_2 - x_1)^2 + (y_2 - y_1)^2}$

$= \sqrt{(-2-3)^2 + (-3-2)^2} = \sqrt{(-5)^2 + (-5)^2} = \sqrt{25+25} = \sqrt{50} = 7.07$ యూనిట్లు

BALABHADRA SURESH

B (-2, -3) C (2, 3)

$(x_1, y_1)$ $(x_2, y_2)$

$BC = \sqrt{(x_2 - x_1)^2 + (y_2 - y_1)^2}$

$= \sqrt{(2+2)^2 + (3+3)^2} = \sqrt{(4)^2 + (6)^2} = \sqrt{16+36} = \sqrt{52} = 7.21$ యూనిట్లు

A (3, 2), C (2, 3)

$AC = \sqrt{(2-3)^2 + (3-2)^2} = \sqrt{(-1)^2 + (1)^2} = \sqrt{1+1} = \sqrt{2} = 1.41$ యూనిట్లు

ఏ రెండు భుజాముల పొడవుల మొత్తమైనా మూడవ దానికంటే ఎక్కువ కావున ఇచ్చిన బిందువులు ఒక త్రిభుజాన్ని ఏర్పరుస్తాయి.

**ఉదాహరణ -6. బిందువులు $(1, 7), (4, 2), (-1, -1)$ మరియు $(-4, 4)$ లు ఒక చతురస్రం యొక్క శీర్షాలు అవుతాయని చూపండి .**

సాధన : $A(1, 7), B(4, 2), C(-1, -1)$ మరియు $D(-4, 4)$

A(1, 7)$=(x_1, y_1)$ , B(4, 2) $=(x_2, y_2)$,

$AB = \sqrt{(x_2 - x_1)^2 + (y_2 - y_1)^2}$

$= \sqrt{(4-1)^2 + (2-7)^2}$

$= \sqrt{(3)^2 + (-5)^2}$

$= \sqrt{9+25} = \sqrt{34}$ యూనిట్లు

B (4, 2) $=(x_1, y_1)$ C (-1, -1) $=(x_2, y_2)$

$BC = \sqrt{(x_2 - x_1)^2 + (y_2 - y_1)^2}$

$= \sqrt{(-1-4)^2 + (-1-2)^2}$

$= \sqrt{(-5)^2 + (-3)^2}$

$= \sqrt{25+9} = \sqrt{34}$ యూనిట్లు

A (1, 7) $=(x_1, y_1)$ C (-1, -1) $=(x_2, y_2)$

$AC = \sqrt{(x_2 - x_1)^2 + (y_2 - y_1)^2}$

$= \sqrt{(-1-1)^2 + (-1-7)^2}$

$= \sqrt{(-2)^2 + (-8)^2}$

$= \sqrt{4+64} = \sqrt{68}$ యూనిట్లు

C (-1, -1) $=(x_1, y_1)$ D (-4, 4) $=(x_2, y_2)$

$CD = \sqrt{(x_2 - x_1)^2 + (y_2 - y_1)^2}$

$= \sqrt{(-4+1)^2 + (4+1)^2}$

$= \sqrt{(-3)^2 + (5)^2}$

$= \sqrt{9+25} = \sqrt{34}$ యూనిట్లు

D (-4, 4) $=(x_1, y_1)$ A(1, 7) $=(x_2, y_2)$

$DA = \sqrt{(x_2 - x_1)^2 + (y_2 - y_1)^2}$

$= \sqrt{(1+4)^2 + (7-4)^2}$

$= \sqrt{(5)^2 + (3)^2}$

$= \sqrt{25+9} = \sqrt{34}$ యూనిట్లు

B (4, 2) $=(x_1, y_1)$ D (-4, 4) $=(x_1, y_1)$

$BD = \sqrt{(x_2 - x_1)^2 + (y_2 - y_1)^2}$

$= \sqrt{(-4-4)^2 + (4-2)^2}$

$= \sqrt{(-8)^2 + (2)^2}$

$= \sqrt{64+4} = \sqrt{68}$ యూనిట్లు

భుజాలు $AB = BC = CD = DA$ మరియు కర్ణాలు $AC = BD$. నాలుగు భుజాల పొడవులు సమానం మరియు కర్ణాల పొడవులు కూడా సమానం కావున ABCD అనేది ఒక చతురస్రం అవుతుంది .

BALABHADRA SURESH

**ఉదాహరణ -7: మాధురి ,మీనా ,పల్లవి లు వరుసగా $A(3,1), B(6,4)$ మరియు $C(8,6)$ స్థానాలలో కూర్చున్నారు . వారు ముగ్గురూ ఒకే సరళరేఖలో కూర్చున్నారని మీరు భావిస్తున్నారా ?**

సాధన : $A(3,1), B(6,4)$
$(x_1,y_1)\ (x_2,y_2)$

$$AB = \sqrt{(x_2-x_1)^2+(y_2-y_1)^2}$$

$$= \sqrt{(6-3)^2+(4-1)^2}$$

$$= \sqrt{(3)^2+(3)^2} = \sqrt{9+9} = \sqrt{18} = 3\sqrt{2} \text{ యూనిట్లు}$$

$B(6,4)$ , $C(8,6)$
$(x_1,y_1)$ $(x_2,y_2)$

$$BC = \sqrt{(x_2-x_1)^2+(y_2-y_1)^2}$$

$$= \sqrt{(8-6)^2+(6-4)^2}$$

$$= \sqrt{(2)^2+(2)^2}$$

$$= \sqrt{4+4} = \sqrt{8} = 2\sqrt{2} \text{ యూనిట్లు}$$

$A(3,1)$, $C(8,6)$
$(x_1,y_1)$ $(x_2,y_2)$

$$AC = \sqrt{(x_2-x_1)^2+(y_2-y_1)^2}$$

$$= \sqrt{(8-3)^2+(6-1)^2}$$

$$= \sqrt{(5)^2+(5)^2}$$

$$= \sqrt{25+25} = \sqrt{50} = 5\sqrt{2} \text{ యూనిట్లు}$$

ఇపుడు $AB+BC=3\sqrt{2}+2\sqrt{2}=5\sqrt{2}=AC$

కాబట్టి A, B మరియు C బిందువులు సరేఖీయాలు . కావున వారు ముగ్గురు ఒకే సరళరేఖలో కూర్చున్నారు .

**ఉదాహరణ -8. బిందువు $(x,y)$ అనునది $(7,1)$ మరియు $(3,5)$ లకు సమదూరంలో ఉన్నది అయిన $x$ మరియు $y$ ల మధ్య సంబంధమును కనుగొనండి .**

సాధన : $A(7,1)$ $B(3,5)$ లకు సమానదూరంలో ఉన్న బిందువు $P(x,y)$ అనుకొనుము

అపుడు AP=BP అగును

$A(7,1)$ $P(x,y)$
$(x_1,y_1)$ $(x_2,y_2)$

$$AP = \sqrt{(x_2-x_1)^2+(y_2-y_1)^2}$$

$$= \sqrt{(x-7)^2+(y-1)^2}$$

$$= \sqrt{x^2-14x+49+y^2-2y+1}$$

$$= \sqrt{x^2+y^2-14x-2y+50}$$

$B(3,5)$. $P(x,y)$
$(x_1,y_1)$ $(x_2,y_2)$

$$BP = \sqrt{(x_2-x_1)^2+(y_2-y_1)^2}$$

$$= \sqrt{(x-3)^2+(y-5)^2}$$

$$= \sqrt{x^2-6x+9+y^2-10y+25}$$

$$= \sqrt{x^2+y^2-6x-10y+34}$$

BALABHADRA SURESH

లెక్క ప్రకారం AP = BP ⇒ $AP^2 = BP^2$

$x^2 + y^2 - 14x - 2y + 50 = x^2 + y^2 - 6x - 10y + 34$

$x^2 + y^2 - 14x - 2y + -x^2 - y^2 + 6x + 10y = 34 - 50 = 0$

$-8x + 8y = -16 \Rightarrow x - y = 2$ .

**ఉదాహరణ -9. A(6, 5) మరియు B(– 4, 3) లకు సమానదూరంలో Y-అక్షం పై నున్న బిందువు నిరూపకాలు కనుగొనండి .**

సాధన : A మరియు B లకు సమానదూరంలో Y- అక్షం పై ఉన్న బిందువు P(0, y) అనుకొనుము

A(6, 5), P(0, y)

$AP = \sqrt{(x_2 - x_1)^2 + (y_2 - y_1)^2}$

$= \sqrt{(0 - 6)^2 + (y - 5)^2}$

$= \sqrt{36 + y^2 - 10y + 25}$

$= \sqrt{y^2 - 10y + 61}$

B(– 4, 3), P(0, y)

$BP = \sqrt{(x_2 - x_1)^2 + (y_2 - y_1)^2}$

$= \sqrt{(0 + 4)^2 + (y - 3)^2}$

$= \sqrt{16 + y^2 - 6y + 9}$

$= \sqrt{y^2 - 6y + 25}$

కానీ $AP = BP \Rightarrow AP^2 = BP^2$

$y^2 - 10y + 61 = y^2 - 6y + 25$

$y^2 - 10y - y^2 + 6y = 25 - 61$

$-4y = -36 \Rightarrow y = 9$

కావలసిన బిందువు (0, 9).

BALABHADRA SURESH

**అభ్యాసం 7.1**

**కింద ఇవ్వబడిన బిందువుల మధ్యదూరంను కనుగొనండి .**

**(i) (2, 3) మరియు (4, 1)**

Sol: బిందువుల మధ్యదూరం $= \sqrt{(x_2 - x_1)^2 + (y_2 - y_1)^2}$

$= \sqrt{(4 - 2)^2 + (1 - 3)^2}$

$= \sqrt{(2)^2 + (-2)^2}$

$= \sqrt{4 + 4} = \sqrt{8} = 2\sqrt{2}$ యూనిట్లు

**(ii) (–5, 7) మరియు (–1, 3)**

సాధన : బిందువుల మధ్యదూరం $= \sqrt{(x_2 - x_1)^2 + (y_2 - y_1)^2}$

$= \sqrt{(-1+5)^2 + (3-7)^2}$

$= \sqrt{(4)^2 + (-4)^2}$

$= \sqrt{16+16} = \sqrt{32} = 4\sqrt{2}$ యూనిట్లు

**(iii) (–2, –3) మరియు (3, 2)**

సాధన : బిందువుల మధ్యదూరం $= \sqrt{(x_2 - x_1)^2 + (y_2 - y_1)^2}$

$= \sqrt{(3+2)^2 + (2+3)^2}$

$= \sqrt{(5)^2 + (5)^2}$

$= \sqrt{25+25} = \sqrt{50} = 5\sqrt{2}$ యూనిట్లు

**(iv) (a, b) మరియు (–a, –b)**

సాధన : బిందువుల మధ్యదూరం $= \sqrt{(x_2 - x_1)^2 + (y_2 - y_1)^2}$

$= \sqrt{(-a-a)^2 + (-b-b)^2}$

$= \sqrt{(-2a)^2 + (-2b)^2}$

$= \sqrt{4a^2 + 4a^2} = \sqrt{8a^2} = 2\sqrt{2}\,.\,a$ యూనిట్లు

2. **బిందువులు (0, 0) మరియు (36, 15)ల మధ్యదూరాన్ని కనుగొనండి .**

సాధన : బిందువులు (0, 0) మరియు (36, 15).

బిందువుల మధ్యదూరం $= \sqrt{x^2 + y^2}$

$= \sqrt{36^2 + 15^2} = \sqrt{1296 + 225} = \sqrt{1521} = 39$ యూనిట్లు

3. **బిందువులు (1, 5), (2, 3) మరియు (–2, –1) లు సరేఖీయాలో కాదో సరిచూడండి .**

సాధన : ఇచ్చిన బిందువులు $A\ (1,5)$ , $B\ (2,3)$ , $C\ (-2,-1)$

$A\ (1,5) = (x_1, y_1)$ $B\ (2,3) = (x_2, y_2)$

$AB = \sqrt{(x_2 - x_1)^2 + (y_2 - y_1)^2}$

$= \sqrt{(2-1)^2 + (3-5)^2}$

$= \sqrt{(1)^2 + (-2)^2}$

BALABHADRA SURESH

$= \sqrt{1+4} = \sqrt{5}$ యూనిట్లు

$B\ (2,3) = (x_1, y_1) \quad C\ (-2,-1) = (x_2, y_2)$

$BC = \sqrt{(x_2 - x_1)^2 + (y_2 - y_1)^2}$

$= \sqrt{(-2-2)^2 + (-1-3)^2}$

$= \sqrt{16+16}$

$= \sqrt{32} = \sqrt{16 \times 2} == 4\sqrt{2}$ యూనిట్లు

$A\ (1,5) = (x_1, y_1) \quad C\ (-2,-1) = (x_2, y_2)$

$AC = \sqrt{(x_2 - x_1)^2 + (y_2 - y_1)^2}$

$= \sqrt{(-2-1)^2 + (-1-5)^2}$

$= \sqrt{(-3)^2 + (-6)^2}$

$= \sqrt{9+36} = \sqrt{45} = \sqrt{9 \times 5} = 3\sqrt{5}$ యూనిట్లు

ఏ రెండు భుజాల మొత్తం మూడవ భుజం నకు సమానంగా లేదు కావున .ఇచ్చిన బిందువులు సరేఖీయాలు

కాదు .

4. **బిందువులు $(5,-2), (6,4)$ మరియు $(7,-2)$ లు ఒక సమద్విబాహు త్రిభుజం యొక్క శీర్షాలు అవుతాయా?**

సాధన : ఇచ్చిన బిందువులు A $(5,-2)$, B$(6,4)$ మరియు C $(7,-2)$

A $(5,-2)$, B$(6,4)$
$(x_1, y_1)$ $(x_2, y_2)$

$AB = \sqrt{(x_2 - x_1)^2 + (y_2 - y_1)^2}$

$= \sqrt{(6-5)^2 + (4+2)^2}$

$= \sqrt{(1)^2 + (6)^2}$

$= \sqrt{1+36} = \sqrt{37}$ యూనిట్లు

B(6, 4), C(7, -2)
$(x_1, y_1)$ $(x_2, y_2)$

$BC = \sqrt{(x_2 - x_1)^2 + (y_2 - y_1)^2}$

$= \sqrt{(7-6)^2 + (-2-4)^2}$

$= \sqrt{(1)^2 + (-6)^2}$

$= \sqrt{1+36} = \sqrt{37}$ యూనిట్లు

A(5, -2), C(7, -2)
$(x_1, y_1)$ $(x_2, y_2)$

$AC = \sqrt{(x_2 - x_1)^2 + (y_2 - y_1)^2}$

$= \sqrt{(7-5)^2 + (-2+2)^2}$

$= \sqrt{(2)^2 + (0)^2} = \sqrt{4+0} = \sqrt{4} = 2$ యూనిట్లు

ఇక్కడ AB=BC కావున $\Delta ABC$ ఒక సమద్విబాహు త్రిభుజం అవుతుంది .

BALABHADRA SURESH

5. **A(3,4) , B(6,7), C(9,4) మరియు D(6,1) బిందువులు ఒక చతురస్రం శీర్షాలు అవుతాయని చూపండి.**

సాధన : A(3,4) , B(6,7)

$AB = \sqrt{(x_2 - x_1)^2 + (y_2 - y_1)^2}$

$= \sqrt{(6-3)^2 + (7-4)^2}$

$= \sqrt{(3)^2 + (3)^2}$

$= \sqrt{9+9} = \sqrt{18} = 3\sqrt{2}$ యూనిట్లు

B(6,7), C(9,4)

$BC = \sqrt{(9-6)^2 + (4-7)^2}$

$= \sqrt{(3)^2 + (-3)^2}$

$= \sqrt{9+9} = \sqrt{18} = 3\sqrt{2}\ units$

C(9,4) , D(6,1)

$CD = \sqrt{(6-9)^2 + (1-4)^2}$

$= \sqrt{(-3)^2 + (-3)^2}$

$= \sqrt{9+9} = \sqrt{18} = 3\sqrt{2}$ యూనిట్లు

D(6,1), A(3,4)

$\text{DA} = \sqrt{(3-6)^2 + (4-1)^2}$

$= \sqrt{(-3)^2 + (3)^2}$

$= \sqrt{9+9} = \sqrt{18} = 3\sqrt{2}$ యూనిట్లు

A(3,4), C(9,4)

$\text{AC} = \sqrt{(9-3)^2 + (4-4)^2}$

$= \sqrt{(6)^2 + (0)^2}$

$= \sqrt{36+0} = \sqrt{36} = 6$ యూనిట్లు

B(6,7), D(6,1)

$\text{BD} = \sqrt{(6-6)^2 + (1-7)^2}$

$= \sqrt{(0)^2 + (-6)^2}$

$= \sqrt{0+36} = \sqrt{36} = 6$ యూనిట్లు

AB = BC = CD = DA మరియు AC = BD.

నాలుగు భుజాల పొడవులు సమానం మరియు కర్ణాల పొడవులు సమానం కావున ABCD ఒక చతురస్రం .

**6. బిందువులు $A(a,0), B(-a,0), C(0, a\sqrt{3})$ అనునవి ఒక సమబాహు త్రిభుజాన్ని ఏర్పరచగలవని చూపండి .**

సాధన : $A(a,0), B(-a,0)$

$(x_1, y_1) \qquad (x_2, y_2)$

$\text{AB} = \sqrt{(x_2 - x_1)^2 + (y_2 - y_1)^2}$

$= \sqrt{(-a-a)^2 + (0-0)^2}$

$= \sqrt{(-2a)^2 + (0)^2} = \sqrt{4a^2} = 2a$ యూనిట్లు

$B(-a,0), C(0, a\sqrt{3})$

$\text{BC} = \sqrt{(0+a)^2 + \left(a\sqrt{3} - 0\right)^2}$

$= \sqrt{a^2 + 3a^2}$

$= \sqrt{4a^2} = 2a$ యూనిట్లు

$A(a,0), C(0, a\sqrt{3})$

$\text{AC} = \sqrt{(0-a)^2 + \left(a\sqrt{3} - 0\right)^2}$

$= \sqrt{a^2 + 3a^2}$

$= \sqrt{4a^2} = 2a$ యూనిట్లు

AB=BC=AC=$2a$ యూనిట్లు కావున $\Delta ABC$ ఒక సమబాహు త్రిభుజం .

**7. బిందువులు $(-7,-3), (5,10), (15,8)$ మరియు $(3,-5)$ లు వరుసగా ఒక సమాంతర చతుర్భుజానికి శీర్షాలు అవుతాయని చూపండి.**

BALABHADRA SURESH

సాధన : ఇచ్చిన బిందువులు A(−7, −3), B(5, 10), C(15, 8) మరియు D(3, −5)

A(−7, −3), B(5, 10),
$(x_1, y_1)$ $(x_2, y_2)$

$AB = \sqrt{(x_2 - x_1)^2 + (y_2 - y_1)^2}$

$= \sqrt{(5+7)^2 + (10+3)^2}$

$= \sqrt{(12)^2 + (13)^2}$

$= \sqrt{144+169} = \sqrt{313}$ యూనిట్లు

C(15, 8) , D(3, −5)

$CD = \sqrt{(3-15)^2 + (-5-8)^2}$

$= \sqrt{(-12)^2 + (-13)^2}$

$= \sqrt{144+169}$

$= \sqrt{313}$ యూనిట్లు

B(5, 10), C(15, 8)

$BC = \sqrt{(15-5)^2 + (8-10)^2}$

$= \sqrt{(10)^2 + (-2)^2}$

$= \sqrt{100+4} = \sqrt{104}$ యూనిట్లు

D(3, −5), A(−7, −3)

$DA = \sqrt{(-7-3)^2 + (-3+5)^2}$

$= \sqrt{(-10)^2 + (2)^2}$

$= \sqrt{100+4}$

$= \sqrt{104}$ యూనిట్లు

ఇక్కడ AB=CD మరియు BC=AD ⇒ ఎదురెదురు భుజాలు సమానం కావున ఇచ్చిన బిందువులు ఒక సమాంతర చతుర్భుజానికి శీర్షాలు అవుతాయి.

**8. బిందువులు (−4, −7), (−1, 2), (8, 5) మరియు (5, −4) లు వరుసగా ఒక సమ చతుర్భుజం (rhombus) యొక్క శీర్షాలు అవుతాయని చూపండి . దాని వైశాల్యం కనుగొనండి ..**

సాధన : ఇచ్చిన బిందువులు $A\,(-4,-7)$ , $B\,(-1,2)$ , $C\,(8,5)$ , $D\,(5,-4)$

$A(-4,-7) = (x_1, y_1), B(-1,2) = (x_2, y_2)$

$AB = \sqrt{(x_2 - x_1)^2 + (y_2 - y_1)^2}$

$= \sqrt{(-1+4)^2 + (2+7)^2}$

$= \sqrt{(3)^2 + (9)^2}$

$= \sqrt{9+81} = \sqrt{90}$ యూనిట్లు

$B(-1,2) = (x_1, y_1), C(8,5) = (x_2, y_2)$

$BC = \sqrt{(x_2 - x_1)^2 + (y_2 - y_1)^2}$

$= \sqrt{(8+1)^2 + (5-2)^2}$

$= \sqrt{(9)^2 + (3)^2}$

$= \sqrt{81+9} = \sqrt{90}$ యూనిట్లు

$A\,(-4,-7) = (x_1, y_1), C\,(8,5) = (x_2, y_2)$

$AC = \sqrt{(x_2 - x_1)^2 + (y_2 - y_1)^2}$

$= \sqrt{(8+4)^2 + (5+7)^2}$

$= \sqrt{(12)^2 + (12)^2}$

$= \sqrt{144+144} = \sqrt{288}$ యూనిట్లు

$C(8,5) = (x_1, y_1), D(5,-4) = (x_2, y_2)$

$CD = \sqrt{(x_2 - x_1)^2 + (y_2 - y_1)^2}$

$= \sqrt{(5-8)^2 + (-4-5)^2}$

$= \sqrt{(-3)^2 + (-9)^2}$

$= \sqrt{9+81} = \sqrt{90}$ యూనిట్లు

$A(-4,-7) = (x_1, y_1)\,, D(5,-4) = (x_2, y_2)$

$AD = \sqrt{(x_2 - x_1)^2 + (y_2 - y_1)^2}$

$= \sqrt{(5+4)^2 + (-4+7)^2}$

$= \sqrt{(3)^2 + (9)^2}$

$= \sqrt{9+81} = \sqrt{90}$ యూనిట్లు

$B(-1,2) = (x_1, y_1), D(5,-4) = (x_2, y_2)$

BALABHADRA SURESH

$BD = \sqrt{(x_2 - x_1)^2 + (y_2 - y_1)^2}$

$= \sqrt{(5+1)^2 + (-4-2)^2}$

$= \sqrt{(6)^2 + (-6)^2}$

$= \sqrt{36+36} = \sqrt{72}$ యూనిట్లు

ఇక్కడ $AB = BC = CD = AD$ మరియు $AC \neq BD$

నాలుగు భుజాలు సమానం మరియు కర్ణాలు సమానం కాదు కావున ఇది ఒక సమ చతుర్భుజం .

సమ చతుర్భుజం వైశాల్యం $= \frac{1}{2} \times d_1 \times d_2 = \frac{1}{2} \times AC \times BD = \frac{1}{2} \times \sqrt{288} \times \sqrt{72}$

$= \frac{1}{2} \times \sqrt{144 \times 2} \times \sqrt{36 \times 2} = \frac{1}{2} \times 12 \times \sqrt{2} \times 6 \times \sqrt{2} = 72$ చదరపు యూనిట్లు

**9. కింద ఇవ్వబడిన బిందువులతో ఏర్పడే చతుర్భుజం ఏ రకమైనదో ? దాని పేరు తెలపండి .**

**(i) (−1, −2), (1, 0), (−1, 2), (−3, 0).**

సాధన : ఇచ్చిన బిందువులు A(−1, −2), B (1, 0), C (−1, 2), D(−3, 0).

A(−1, −2), B (1, 0)

$(x_1, y_1)$ $(x_2, y_2)$

$AB = \sqrt{(x_2 - x_1)^2 + (y_2 - y_1)^2}$

$= \sqrt{(1+1)^2 + (0+2)^2}$

$= \sqrt{(2)^2 + (2)^2}$

$= \sqrt{4+4} = \sqrt{8} = 2\sqrt{2}$ యూనిట్లు

C (−1, 2), D(−3, 0).

$CD = \sqrt{(-3+1)^2 + (0-2)^2}$

$= \sqrt{(-2)^2 + (2)^2}$

$= \sqrt{4+4} = \sqrt{8} = 2\sqrt{2}$ యూనిట్లు

D(−3, 0), A(−1, −2)

$DA = \sqrt{(-1+3)^2 + (-2-0)^2}$

$= \sqrt{(2)^2 + (-2)^2}$

$= \sqrt{4+4} = \sqrt{8} = 2\sqrt{2}$ యూనిట్లు

B (1, 0), C (−1, 2)

$BC = \sqrt{(-1-1)^2 + (2-0)^2}$

$= \sqrt{(-2)^2 + (2)^2}$

$= \sqrt{4+4} = \sqrt{8} = 2\sqrt{2}$ యూనిట్లు

A(−1, −2), C (-1, 2)

$AC = \sqrt{(-1+1)^2 + (2+2)^2}$

$= \sqrt{(0)^2 + (4)^2}$

$= \sqrt{16} = 4$ యూనిట్లు

B (1, 0), D (−3, 0)

$BC = \sqrt{(-3-1)^2 + (0-0)^2}$

$= \sqrt{(-4)^2 + (0)^2}$

$= \sqrt{16} = 4$ యూనిట్లు

AB = BC = CD = DA మరియు AC = BD. నాలుగు భుజాలు సమానం మరియు కర్ణాలు సమానం

కావున ABCD ఒక చతురస్రం .

**(ii) (−3, 5), (1, 10), (3, 1), (−1, −4)**

BALABHADRA SURESH

సాధన : ఇచ్చిన బిందువులు A(−3, 5), B(1, 10), C(3, 1), D(−1, −4)

A(−3, 5), B (1, 10)

$(x_1, y_1)$ $(x_2, y_2)$

$AB = \sqrt{(x_2 - x_1)^2 + (y_2 - y_1)^2}$

$= \sqrt{(1+3)^2 + (10-5)^2}$

$= \sqrt{(4)^2 + (5)^2}$

$= \sqrt{16+25} = \sqrt{41}$ యూనిట్లు

B(1, 10), C(3, 1)

$BC = \sqrt{(3-1)^2 + (1-10)^2}$

$= \sqrt{(2)^2 + (-9)^2}$

$= \sqrt{4+81} = \sqrt{85}$ యూనిట్లు

C(3, 1), D(−1, −4)

$CD = \sqrt{(-1-3)^2 + (-4-1)^2}$

$= \sqrt{(-4)^2 + (-5)^2}$

$= \sqrt{16+25} = \sqrt{41}$ యూనిట్లు

$D(-1, -4), A(-3, 5)$

$DA = \sqrt{(-3+1)^2 + (5+4)^2}$

$= \sqrt{(-2)^2 + (9)^2}$

$= \sqrt{4+81} = \sqrt{85}$ యూనిట్లు

A(−3, 5), C (3, 1)

$AC = \sqrt{(3+3)^2 + (1-5)^2}$

$= \sqrt{(6)^2 + (-4)^2}$

$= \sqrt{36+16} = \sqrt{52}$ యూనిట్లు

$B$ (1, 10), $D$ (−1, −4)

$BD = \sqrt{(-1-1)^2 + (-4-10)^2}$

$= \sqrt{(-2)^2 + (-14)^2}$

$= \sqrt{4+196} = \sqrt{200}$ యూనిట్లు

AB =CD, BC =DA *మరియు* AC ≠ BD.

నాలుగు భుజాలు సమానం మరియు కర్ణాలు సమానం కాదు .కావున ఇచ్చిన బిందువులు ఒక సమ చతుర్భుజాన్ని ఏర్పరుస్తాయి

**(iii) (4, 5), (7, 6), (4, 3), (1, 2)**

సాధన : ఇచ్చిన బిందువులు A(4, 5), B(7, 6), C(4, 3), D(1, 2)

A(4, 5), B(7, 6),

$(x_1, y_1)$ $(x_2, y_2)$

$AB = \sqrt{(x_2 - x_1)^2 + (y_2 - y_1)^2}$

$= \sqrt{(7-4)^2 + (6-5)^2}$

$= \sqrt{(3)^2 + (1)^2}$

$= \sqrt{9+1} = \sqrt{10}$ యూనిట్లు

B(7, 6), C(4, 3),

$BC = \sqrt{(4-7)^2 + (3-6)^2}$

$= \sqrt{(-3)^2 + (-3)^2}$

$= \sqrt{9+9} = \sqrt{18} = 3\sqrt{2}$ యూనిట్లు

C(4, 3), D(1, 2)

$CD = \sqrt{(1-4)^2 + (2-3)^2}$

$= \sqrt{(-3)^2 + (-1)^2}$

$= \sqrt{9+1} = \sqrt{10}$ యూనిట్లు

$D(1, 2), A(4, 5)$

$DA = \sqrt{(4-1)^2 + (5-2)^2}$

BALABHADRA SURESH

$= \sqrt{(3)^2 + (3)^2}$

A(4, 5), C (4, 3)

$AC = \sqrt{(4-4)^2 + (3-5)^2}$

$= \sqrt{(0)^2 + (-2)^2}$

$= \sqrt{4} = 2$ యూనిట్లు

$= \sqrt{9+9} = \sqrt{18} = 3\sqrt{2}\ units$

$B\ (7, 6), D\ (1, 2)$

$BD = \sqrt{(1-7)^2 + (2-6)^2}$

$= \sqrt{(-6)^2 + (-4)^2}$

$= \sqrt{36+16} = \sqrt{52}$ యూనిట్లు

AB =CD, BC =DA మరియు $AC \neq BD$.

నాలుగు భుజాలు సమానం మరియు కర్ణాలు సమానం కాదు .కావున ఇచ్చిన బిందువులు ఒక సమ చతుర్భుజాన్ని ఏర్పరుస్తాయి

**10. X-అక్షం పై ఉంటూ బిందువులు (2, −5) మరియు (−2, 9) లకు సమాన దూరంలో నున్న బిందువును కనుగొనండి .**

సాధన :ఇచ్చిన బిందువులు A(2, −5) మరియు B(−2, 9).

Aమరియు B లకు సమాన దూరంలో X-అక్షం పై నున్న బిందువు $P(x, o)$ అనుకొనుము

$A(2,-5), P(x, o)$

$AP = \sqrt{(x_2 - x_1)^2 + (y_2 - y_1)^2}$

$= \sqrt{(x-2)^2 + (0+5)^2}$

$= \sqrt{x^2 - 4x + 4 + 25}$

$= \sqrt{x^2 - 4x + 29}$

$B(-2, 9), P(x, o)$

$BP = \sqrt{(x_2 - x_1)^2 + (y_2 - y_1)^2}$

$= \sqrt{(x+2)^2 + (0-9)^2}$

$= \sqrt{x^2 + 4x + 4 + 81}$

$= \sqrt{x^2 + 4x + 85}$

లెక్క ప్రకారం AP=BP⇒ $AP^2 = BP^2$

$x^2 - 4x + 29 = x^2 + 4x + 85$

$x^2 - 4x - x^2 - 4x = 85 - 29$

$-8x = 56 \Rightarrow x = \frac{56}{-8} = -7$

కావలసిన బిందువు (−7, 0).

BALABHADRA SURESH

11. బిందువులు (x, 7) మరియు (1, 15) ల మధ్య దూరం 10 యూనిట్లు , అయిన $x$ విలువ ఎంత ?

సాధన : ఇచ్చిన బిందువులు $(x, 7)$ , $(1,15)$

$(x_1, y_1)$ $(x_2, y_2)$

ఇచ్చిన బిందువుల మధ్య దూరం = 10

$\sqrt{(x_2 - x_1)^2 + (y_2 - y_1)^2} = 10$

$\sqrt{(1 - x)^2 + (15 - 7)^2} = 10$

ఇరువైపులా వర్గం చేయగా

$(x - 1)^2 + 8^2 = 10^2$

$(x - 1)^2 + 64 = 100$

$(x - 1)^2 = 100 - 64 = 36$

$(x - 1) = \sqrt{36} = \pm 6$

$x = 6 + 1$ లేదా $-6 + 1$

$x = 7$ లేదా $-5$

**12. బిందువులు P(2, −3) మరియు Q(10, y) ల మధ్య దూరం 10 యూనిట్లు అయిన y విలువ ఎంత ?**

సాధన : ఇచ్చిన బిందువులు P $(2, -3)$ , Q $(10, y)$

$(x_1, y_1)$ $(x_2, y_2)$

ఇచ్చిన బిందువుల మధ్య దూరం = 10

$\sqrt{(x_2 - x_1)^2 + (y_2 - y_1)^2} = 10$

$\sqrt{(10 - 2)^2 + (y + 3)^2} = 10$

ఇరువైపులా వర్గం చేయగా

$(8)^2 + (y + 3)^2 = 10^2$

$(y + 3)^2 = 10^2 - (8)^2 = 100 - 64 = 36$

$y + 3 = \sqrt{36} = \pm 6$

$y + 3 = 6$ లేదా $y + 3 = -6$

$y = 6 - 3$ లేదా $y = -6 - 3$

$y = 3$ లేదా $-9$

**13. బిందువు (−5, 6) గుండా పోవు వృత్తం యొక్క కేంద్రం (3, 2) అయిన దాని వ్యాసార్ధంను కనుగొనండి ?**

Sol: వృత్త కేంద్రం $O = (3,2)$ వృత్తం పై ఒక బిందువు $A = (-5,6)$

$(x_1, y_1)$ $(x_2, y_2)$

వృత్త వ్యాసార్ధం (OA) = $\sqrt{(x_2 - x_1)^2 + (y_2 - y_1)^2}$

BALABHADRA SURESH

$= \sqrt{(-5-3)^2 + (6-2)^2}$

$= \sqrt{(-8)^2 + (4)^2}$

$= \sqrt{64+16}$

$= \sqrt{80} = \sqrt{16 \times 5} = 4\sqrt{5}$ యూనిట్లు $(-5, 6)$.

**14. బిందువులు (1, 5), (5, 8) మరియు (13, 14)లతో త్రిభుజమును గీయగలమా? కారణం తెలపండి .**

సాధన : ఇచ్చిన బిందువులు $A\ (1,5)$ , $B\ (5,8)$ , $C\ (13,14)$

$A\ (1,5) = (x_1, y_1), B\ (5,8) = (x_2, y_2)$

$AB = \sqrt{(x_2-x_1)^2 + (y_2-y_1)^2}$

$= \sqrt{(5-1)^2 + (8-5)^2}$

$= \sqrt{(4)^2 + (3)^2}$

$= \sqrt{16+9} = \sqrt{25} = 5$ యూనిట్లు

$B\ (5,8) = (x_1, y_1), C\ (13,14) = (x_2, y_2)$

$BC = \sqrt{(x_2-x_1)^2 + (y_2-y_1)^2}$

$= \sqrt{(13-5)^2 + (14-8)^2}$

$= \sqrt{(8)^2 + (6)^2}$

$= \sqrt{64+36} = \sqrt{100} = 10$ యూనిట్లు

$A\ (1,5) = (x_1, y_1), C\ (13,14) = (x_2, y_2)$

$AC = \sqrt{(x_2-x_1)^2 + (y_2-y_1)^2}$

$= \sqrt{(13-1)^2 + (14-5)^2}$

$= \sqrt{(12)^2 + (9)^2}$

$= \sqrt{144+81} = \sqrt{225} = 15$ యూనిట్లు

AB = 5 యూనిట్లు, BC = 10 యూనిట్లు , AC = 15 యూనిట్లు

$AB + BC = 5 + 10 = 15$ యూనిట్లు

$AB + BC = AC \Rightarrow A, B, C$ లు సరేఖీయ బిందువులు

∴ ఇచ్చిన బిందువులతో త్రిభుజమును గీయలేము .

**14. బిందువు (x, y) అనేది (−2, 8) మరియు (−3, −5) లకు సమానదూరం లో ఉన్నది . అయిన xమరియు y ల మధ్య సంబంధమును కనుక్కోండి .**

సాధన : A (−2, 8) మరియు B(−3, −5) అనుకొనుము

P(x,y) అనేది A మరియు B లకు సమాన దూరంలో ఉన్నది .కావున AP=BP

$AP = \sqrt{(x_2-x_1)^2 + (y_2-y_1)^2}$

$= \sqrt{(x+2)^2 + (y-8)^2}$

$= \sqrt{x^2+4x+4+y^2-16y+64}$

$= \sqrt{x^2+y^2+4x-16y+68}$

$BP = \sqrt{(x+3)^2 + (y+5)^2}$

$= \sqrt{x^2+6x+9+y^2+10y+25}$

$= \sqrt{x^2+y^2+6x+10y+34}$

AP=BP⇒ $AP^2 = BP^2$

BALABHADRA SURESH

$x^2 + y^2 + 4x - 16y + 68 = x^2 + y^2 + 6x + 10y + 34$

$x^2 + y^2 + 4x - 16y - x^2 - y^2 - 6x - 10y = 34 - 68$

$-2x - 26y = -34$

$\Rightarrow x + 13y = 17$ అనేది కావలసిన సంబంధము .

**విభజన సూత్రం** :

1) $A(x_1, y_1)$ మరియు $B(x_2, y_2)$ బిందువులను కలిపే రేఖాఖండాన్ని P(x, y) బిందువు అంతరంగా $m_1 : m_2$ నిష్పత్తి లో విభజిస్తే

$$P(x, y) = \left(\frac{m_1x_2 + m_2x_1}{m_1 + m_2}, \frac{m_1y_2 + m_2y_1}{m_1 + m_2}\right).$$

2) $A(x_1, y_1)$ మరియు $B(x_2, y_2)$ లచే ఏర్పడు రేఖాఖండం మధ్యబిందువు $= \left(\frac{x_1 + x_2}{2}, \frac{y_1 + y_2}{2}\right)$

**ఉదాహరణ -10. బిందువులు (4, −3) మరియు (8, 5) లచే ఏర్పడు రేఖఖండమును 3 : 1 నిష్పత్తి లో అంతరంగా విభజించు బిందువు నిరూపకాలను కనుగొనండి .**

సాధన: ఇచ్చిన బిందువులు $A\ (4, -3)$ , $B\ (8,5)$ నిష్పత్తి $= 3 : 1$

$(x_1, y_1)$ $(x_2, y_2)$ $m_1 : m_2$

$$= \left(\frac{3 \times 8 + 1 \times (4)}{3 + 1}, \frac{3 \times (5) + 1 \times (-3)}{3 + 1}\right)$$

$$= \left(\frac{24 + 4}{4}, \frac{15 - 3}{4}\right)$$

$$= \left(\frac{28}{4}, \frac{12}{4}\right) = (7,3)$$

కావలసిన బిందువు = (7,3)

**ఉదాహరణ -11. బిందువులు (3, 0) మరియు (-1, 4) లచే ఏర్పడు రేఖాఖండం యొక్క మధ్యబిందువును కనుగొనండి .**

సాధన : ఇచ్చిన బిందువులు $(3, 0)$ , $(-1,4)$

$(x_1, y_1)$ $(x_2, y_2)$

$$\text{మధ్యబిందువు} = \left(\frac{x_1 + x_2}{2}, \frac{y_1 + y_2}{2}\right) = \left(\frac{3 - 1}{2}, \frac{0 + 4}{2}\right) = \left(\frac{2}{2}, \frac{4}{2}\right) = (1,2)$$



**ఇవి చేయండి**

BALABHADRA SURESH

1. **బిందువు (3, 5) మరియు (8, 10) లచే ఏర్పడు రేఖాఖండమును 2 : 3 నిష్పత్తిలో అంతరంగా విభజించు బిందువును కనుగొనండి .**

సాధన : ఇచ్చిన బిందువులు $A\ (3,5)$ ,   $B\ (8,10)$   నిష్పత్తి $= 2 : 3$

$(x_1, y_1)$   $(x_2, y_2)$   $m_1 : m_2$

$$P(x,y) = \left(\frac{m_1x_2 + m_2x_1}{m_1 + m_2}, \frac{m_1y_2 + m_2y_1}{m_1 + m_2}\right)$$

$$= \left(\frac{2 \times 8 + 3 \times 3}{2 + 3}, \frac{3 \times 10 + 2 \times 5}{2 + 3}\right)$$

$$= \left(\frac{16 + 9}{5}, \frac{30 + 10}{5}\right)$$

$$= \left(\frac{25}{5}, \frac{40}{5}\right) = (5,8)$$

కావలసిన బిందువు $= (5,8)$

2. **బిందువులు (2, 7) మరియు (12, −7) లచే ఏర్పడు రేఖాఖండం యొక్క మధ్యబిందువును కనుగొనండి .**

సాధన : ఇచ్చిన బిందువులు $(2,7)$ ,   $(12,-7)$

$(x_1, y_1)$   $(x_2, y_2)$

మధ్యబిందువు $= \left(\frac{x_1 + x_2}{2}, \frac{y_1 + y_2}{2}\right) = \left(\frac{2 + 12}{2}, \frac{7 - 7}{2}\right) = \left(\frac{14}{2}, \frac{0}{2}\right) = (7,0)$


కృత్యము

**బిందువులు A(4, 2), B(6, 5) మరియు C(1, 4) లు ΔABC యొక్క శీర్షాలు**




1. A నుండి BC పైకి గీసిన మధ్యగత రేఖ D వద్ద కలుస్తుంది .అయిన D బిందువు నిరూపకలు కనుగొనండి

సాధన : $D =$ $BC$ మధ్య బిందువు $= \left(\frac{6 + 1}{2}, \frac{5 + 4}{2}\right) = \left(\frac{7}{2}, \frac{9}{2}\right)$

2. AP : PD = 2 : 1 అయ్యేవిధంగా AD రేఖపై P బిందువు నిరూపకాలను కనుగొనండి .

సాధన : A(4, 2)= $(x_1, y_1)$   ,$D\ \left(\frac{7}{2}, \frac{9}{2}\right) = (x_2, y_2)$   నిష్పత్తి $=2:1= m_1 : m_2$

$$P(x,y) = \left(\frac{m_1x_2 + m_2x_1}{m_1 + m_2}, \frac{m_1y_2 + m_2y_1}{m_1 + m_2}\right)$$

$$= \left(\frac{2 \times \frac{7}{2} + 1 \times 4}{2 + 1}, \frac{2 \times \frac{9}{2} + 1 \times 2}{2 + 1}\right) = \left(\frac{7 + 4}{3}, \frac{9 + 2}{2}\right) = \left(\frac{11}{3}, \frac{11}{3}\right)$$

BALABHADRA SURESH

**3. BE రేఖను 2 : 1 నిష్పత్తిలో విభజించు బిందువును మరియు CF రేఖను 2 : 1 నిష్పత్తిలో విభజించు బిందువును కనుగొనండి .**

సాధన : E= AC మధ్యబిందువు $=\left(\frac{4+1}{2},\frac{2+4}{2}\right)=\left(\frac{5}{2},\frac{6}{2}\right)=\left(\frac{5}{2},3\right)$

$B(6,5)=(x_1,y_1)$ $E=\left(\frac{5}{2},3\right)=(x_2,y_2)$ నిష్పత్తి $=2:1=m_1:m_2$

$$Q(x,y)=\left(\frac{m_1x_2+m_2x_1}{m_1+m_2},\frac{m_1y_2+m_2y_1}{m_1+m_2}\right)$$

$$=\left(\frac{2\times\frac{5}{2}+1\times 6}{2+1},\frac{2\times 3+1\times 5}{2+1}\right)=\left(\frac{5+6}{3},\frac{6+5}{2}\right)=\left(\frac{11}{3},\frac{11}{3}\right)$$

F = $AB$ మధ్య బిందువు $=\left(\frac{4+6}{2},\frac{2+5}{2}\right)=\left(\frac{10}{2},\frac{7}{2}\right)=\left(5,\frac{7}{2}\right)$

$C(1,4)=(x_1,y_1)$ , $F\left(5,\frac{7}{2}\right)=(x_2,y_2)$ నిష్పత్తి $=2:1=m_1:m_2$

$$R(x,y)=\left(\frac{m_1x_2+m_2x_1}{m_1+m_2},\frac{m_1y_2+m_2y_1}{m_1+m_2}\right)$$

$$=\left(\frac{2\times 5+1\times 1}{2+1},\frac{2\times\frac{7}{2}+1\times 4}{2+1}\right)=\left(\frac{10+1}{3},\frac{7+4}{3}\right)=\left(\frac{11}{3},\frac{11}{3}\right)$$

**4. మీరేమి గమనించారు ?**

సాధన : ఒక త్రిభుజంలోని ప్రతి మధ్యగతరేఖను 2:1 నిష్పత్తిలో విభజించు బిందువు ఆ త్రిభుజం యొక్క గురుత్వ కేంద్రం అవుతుంది .

**త్రిభుజం యొక్క గురుత్వ కేంద్రం:**

$A(x_1,y_1), B(x_2,y_2)$మరియు $C(x_3,y_3)$ లు శీర్షాలుగా గల త్రిభుజ గురుత్వ కేంద్రం యొక్క నిరూపకాలు

$$=\left(\frac{x_1+x_2+x_3}{3},\frac{y_1+y_2+y_3}{3}\right)$$

**ఉదాహరణ -12. బిందువులు $(3,-5),(-7,4),(10,-2)$లు శీర్షాలుగా గల త్రిభుజం యొక్క గురుత్వకేంద్రం ను కనుగొనండి .**

సాధన : త్రిభుజ శీర్షాలు $(3,-5)$ , $(-7,4)$ , $(10,-2)$

$(x_1,y_1)$ $(x_2,y_2)$ $(x_3,y_3)$

గురుత్వకేంద్రం నిరూపకాలు $=\left(\frac{x_1+x_2+x_3}{3},\frac{y_1+y_2+y_3}{3}\right)$

BALABHADRA SURESH

$$= \left(\frac{3-7+10}{3}, \frac{-5+4-2}{3}\right)$$

$$= \left(\frac{6}{3}, \frac{-3}{3}\right) = (2, -1)$$



**ఇవి చేయండి**

**బిందువులు (−4, 6), (2, −2) మరియు (2, 5) లు శీర్షాలుగా గల త్రిభుజం యొక్క గురుత్వ కేంద్రం ను కనుగొనండి .**

సాధన : గురుత్వకేంద్రం నిరూపకాలు $= \left(\frac{x_1+x_2+x_3}{3}, \frac{y_1+y_2+y_3}{3}\right)$

$$= \left(\frac{-4+2+2}{3}, \frac{6-2+5}{3}\right)$$

$$= \left(\frac{-4+4}{3}, \frac{11-2}{3}\right) = \left(\frac{0}{3}, \frac{9}{3}\right) = (0,3)$$



**ప్రయత్నించండి**

**బిందువులు (2, 3), (x, y), (3, −2) లు శీర్షాలుగా గల త్రిభుజం యొక్క గురుత్వకేంద్రం మూలబిందువు అయిన $(x, y)$ ని కనుగొనండి .**

సాధన : త్రిభుజ శీర్షాలు (2, 3), (x, y), (3, −2)

$(x_1, y_1)(x_2, y_2)(x_3, y_3)$

గురుత్వకేంద్రం నిరూపకాలు $= (0,0)$

$$\left(\frac{x_1+x_2+x_3}{3}, \frac{y_1+y_2+y_3}{3}\right) = (0,0)$$

$$\left(\frac{2+x+3}{3}, \frac{3+y-2}{3}\right) = (0,0)$$

$$\left(\frac{5+x}{3}, \frac{1+y}{3}\right) = (0,0)$$

$\frac{5+x}{3} = 0$ మరియు $\frac{1+y}{3} = 0$

$5 + x = 0$ మరియు $1 + y = 0$

$x = -5$ మరియు $y = -1$

**ఉదాహరణ -13. బిందువులు A(− 6, 10) మరియు B(3, − 8)ల చే ఏర్పడు రేఖాఖండమును బిందువు (− 4, 6) ఏ నిష్పత్తిలో విభజిస్తుంది ?**

సాధన : A(− 6, 10) మరియు B(3, − 8) P (− 4, 6)

$(x_1, y_1)$ $(x_2, y_2)$ $(x, y)$

AB రేఖాఖండమును బిందువు P విభజించే నిష్పత్తి $m_1 : m_2$ అనుకొనుము

BALABHADRA SURESH

$$P = (-4,6)$$

$$\left(\frac{m_1x_2 + m_2x_1}{m_1 + m_2}, \frac{m_1y_2 + m_2y_1}{m_1 + m_2}\right) = (-4,6)$$

$$\left(\frac{m_1(3) + m_2(-6)}{m_1 + m_2}, \frac{m_1(-8) + m_2(10)}{m_1 + m_2}\right) = (-4,6)$$

$$\frac{3m_1 - 6m_2}{m_1 + m_2} = -4$$

$$3m_1 - 6m_2 = -4(m_1 + m_2)$$

$$3m_1 - 6m_2 = -4m_1 - 4m_2$$

$$3m_1 + 4m_1 = -4m_2 + 6m_2$$

$$7m_1 = 2m_2$$

$$\frac{m_1}{m_2} = \frac{2}{7} \Rightarrow m_1 : m_2 = 2:7$$

**ఆలోచించి , చర్చించి ,రాయండి** :

బిందువులు A(6, 9) మరియు B(−6, −9) లను కలుపు రేఖాఖండమును

$(x_1, y_1)$ $(x_2, y_2)$

**(a) మూలబిందువు ఏ నిష్పత్తిలో విభజిస్తుంది ? $\overline{AB}$ రేఖాఖండమునకు మూలబిందువును ఏ మంటారు ?**

సాధన : $\frac{m_1x_2+m_2x_1}{m_1+m_2} = 0 \Rightarrow m_1(-6) + m_2(6) = 0 \Rightarrow -6m_1 = -6m_2 \Rightarrow \frac{m_1}{m_2} = \frac{-6}{-6} \Rightarrow m_1 : m_2 = 1:1$

AB రేఖాఖండమునకు మూలబిందువును మధ్య బిందువు అందురు .

**(b) బిందువు P(2, 3)ఏ నిష్పత్తిలో విభజిస్తుంది ?**

సాధన : $\frac{m_1x_2 + m_2x_1}{m_1 + m_2} = 2 \Rightarrow \frac{m_1(-6) + m_2(6)}{m_1 + m_2} = 2$

$$-6m_1 + 6m_2 = 2(m_1 + m_2)$$

$$-6m_1 + 6m_2 = 2m_1 + 2m_2$$

$$-6m_1 - 2m_1 = 2m_2 - 6m_2$$

$$-8m_1 = -4m_2 \Rightarrow \frac{m_1}{m_2} = \frac{-4}{-8} = \frac{1}{2} \Rightarrow m_1 : m_2 = 1:2$$

**(c) బిందువు Q(−2, −3) ఏ నిష్పత్తిలో విభజిస్తుంది ?**

సాధన : $\frac{m_1x_2 + m_2x_1}{m_1 + m_2} = -2 \Rightarrow \frac{m_1(-6) + m_2(6)}{m_1 + m_2} = -2$

$$-6m_1 + 6m_2 = -2(m_1 + m_2)$$

$$-6m_1 + 6m_2 = -2m_1 - 2m_2$$

$$-6m_1 + 2m_1 = -2m_2 - 6m_2$$

$$-4m_1 = -8m_2 \Rightarrow \frac{m_1}{m_2} = \frac{-8}{-4} = \frac{2}{1} \Rightarrow m_1 : m_2 = 2:1$$

BALABHADRA SURESH

**(d) బిందువులు P , Q లు $\overline{AB}$ ని ఎన్ని సమానభాగాలుగా విభజిస్తాయి ?**

సాధన : $\overline{AB}$ రేఖాఖండాన్ని P ,Q బిందువులు 3 సమానభాగాలుగా విభజిస్తాయి .

**(e) P , Q లను ఏమంటారు?**

సాధన : AB రేఖాఖండానికి P , Q లను త్రిధాకరణ బిందువులు అందురు .

**రేఖ యొక్క త్రిధాకరణ బిందువులు**:

1) ఒక రేఖాఖండమును మూడు సమానభాగాలుగా విభజించు బిందువులను "త్రిధాకరణ బిందువులు" అందురు .
